కర్నూలు | నంద్యాల
వార్త
31 జూలై, 2024 బుధవారం పేజీలు 4

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి

**- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 5వ వార్డు కార్పొరేటర్, కీలక నేతలు : మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, జూలై 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 5వ వార్డు కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు జిఎల్‌వి సుజాత, మాజీ కార్పొరేటర్ శేషు యాదవ్ తదితరులు హైదరాబాద్‌లోని మంత్రి టీజీ భరత్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి టీజీ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా టీజీ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని నాయకులు గ్రహిస్తున్నారన్నారు. నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ మంత్రి టీజీ నాయకత ్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరినట్లు నేతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుపై.. పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు, జులై30, ప్రభాతవార్త**
ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆగస్టు 1 వ తేదిన శ్రీశైలం రానున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింటు కలెక్టర్ విష్ణు చరణ్, ఆర్‌డిఓ మల్లికార్జునరెడ్డిలు శ్రీశైలం చేరుకోని ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈక్రమంలోనే మంగళవారంనాడు సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండును జిల్లా ఆధికారులు పరిశీలించారు. ముఖ్యమంత్రి మొదటగా సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని అక్కడి నుండి శ్రీశైలం శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కు వెళ్లనున్నారు. ఈ క్రమంలోనే సుండిపెంట హెలిప్యాడ్ వద్ద భద్రత పరమైనటువంటి వాటిని, ఏర్పాట్లను సమీక్షిస్తు తగు సూచనలు సిబ్బందికి తెలియజేస్తున్నారు. మొదటగా ఆరోజు ఉదయం 9.45 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి సున్నిపెంట హెలిప్యాడ్‌కు 10.30గంటలకు చేరుకుంటారు. ఉదయం 10.50గంటల నుంచి 11.10గంటల వరకు స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటారు. 11.25గంటలకు ఆయన శ్రీశైలం రిజర్వాయర్‌ను సందర్శించి గంగమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. తదుపరి శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంను సందర్శించనునా న్నరు. అనంతరం సుండిపెంటలో ఏర్పాటు చేసే ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొననున్నారు. 12.25 గంటలకు సున్నిపెంట నుంచి బయలుదేరి అనంతపురంకు వెళ్లనున్నారు.

## నూతన కళ్యాణ మంటపాన్ని ప్రారంభించిన పీఠాధిపతి

**మంత్రాలయం, జూలై 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్ వనస్థలిపురంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మంటపాన్ని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు మంగళవారం ప్రారంభించారు. ముందుగా భక్తులు పీఠాధిపతికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భక్తులు పీఠాధిపతిని కాయిన్ స్‌తో తులాభారం నిర్వహించారు. శ్రీమఠంలో శ్రీవిష్ణుహోమం నిర్వహించారు. శ్రీ సుజయీంద్ర కళ్యాణ మంటపాన్ని అశేష భక్తులమధ్య ప్రారంభించారు. భక్తులకు పీఠాధిపతి తప్తముద్రధారణ చేశారు. ఈ సందర్భంగా అనుగ్రహ సందేశం ఇచ్చారు. తరలివచ్చిన భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.




# కరువు సీమలో అన్నదాతకు ఏటా .. నష్టాల వాతలే...!



**- వర్షాబావంతో .. ఎండుతున్న పంటలు**
**- చినుకు కోసం రోజూ .. ఎదురుచూపే..!**

**రాయల సీమలో ఏటా కరువు కాటకాలు.., ప్రకృతి వైపరీత్యాల మూలంగా అన్నదాతకు నష్టాల వాతలు తప్పడం లేదు. సకాలంలో వానలు కురియక పంట నష్టాలకు గురవుతున్న అన్నదాతకు ఈ ఏడాది కూడా చినుకు జాడల్లేక పంటలు ఎండి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. ప్రతి రోజు చినుకు కోసం రైతన్న ఎదురుచూడడం తప్పా ఆకాశం పైనుంచి రాలని చినుకు కోసం రైతన్న రోజూ ... ఎదురుచూస్తూ కళ్లు కాయలు చేసుకుంటున్నా వరుణదేవుడు నుంచి కరుణ దరిదాపునా లేదని చింత చేసుకుంటున్నారు. దీంతో ఈ ఏడాది కూడా అన్నదాతకు కరువు తప్పడం లేదనే స్థితికి చేరింది.**

**కోడుమూరు, జులై 29, ప్రభాతవార్త ః**
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఊరించిన వానలకు రైతులంతా పొలాలను సాగు చేసుకొని తడి ఆరేల్లోగా పంటల సాగు చేసుకున్నారు. మండలంలో ఇప్పటికే 14,314 వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేసుకున్నారు. ఇప్పటి వరకు రైతులు 9వేల203 హెక్టార్లల్లో పత్తి, కొర్ర, సజ్జ, ఆముదం, కంది పంటలను సాగు చేసుకున్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో గత దశాబ్దకాలం నుంచి అధిక శాతం రైతులు వర్షాదారం కింద ఉల్లి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఈ పంటలను సాగు చేసుకునే రైతులకు గత ఐదేళ్లుగా వానలు కురియక పోవడం వల్ల తీవ్రంగా నష్ట పోయ్యారు. ఈ ఏడాదైన వరుణ దేవుడు కరుణ చూపుతాడని గంపెడు ఆశలతో రైతులు ఇప్పటి వరకు 2వేల500 ఎకరాలల్లో వర్షాధారం కింద ఉల్లి పంటలను సాగు చేసుకున్నారు. ఈ పంటలను సాగు చేసుకునే రైతులు ఎకరాకు 40 వేల రూపాయల దాకా పెట్టుబడులు పెట్టారు. మండలంలోని వెంకటగిరి గ్రామంలోనే దాదాపు 1500 వందల ఎకరాలల్లో ఉల్లి పంటలను సాగు చేసుకున్నారు. ఉల్లి నారు, నాట్ల కోసం, వాటిని విత్తేందుకు కూలీల ఖర్చులు భారీగా పెట్టుకున్నారు. అయితే ఈ పంటలను సాగు చేసుకున్న తరువాత నుంచి అనువైన వానలు కురియడం లేదు. వానల కోసం ప్రతి రోజు రైతులు ఆకాశం వైపు చూస్తూ రోజులు లెక్కపెడుతున్నా ... చినుక జాడల్లేక పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇలా ఉల్లి పంటల్లే గాక రైతులు సాగు చేసిన అన్ని పంటలు చినుకు లేక పంటలు వాడుపట్టుతున్నాయి. రాష్ట్రం అంతట వాగులు, వంకలు పొంగి పొర్లడంతో పాటు ప్రాజెక్టుల సైతం జల కళతో కళకళ్లాడుతుంటే సీమ ప్రాంతాలల్లో మాత్రం వానలు లేక కరువు సీమగా మరింది. ఇలా ఏటా ఇదే పరిస్థితులతో సీమ రైతాంగం ఏటా పంట నష్టాలు తప్పడం లేదు. నీటి వనరుల ఉన్నా .. అందని ద్రాక్ష మారాయి...ః కోడుమూరు నియోజకవర్గంలో రైతులకు సాగు నీటి వనరులున్నా .. అవి అందని ద్రాక్షగా మారి పోయ్యాయని చెప్పక తప్పదు. ఈ ప్రాంతంలో తుంగభద్ర దిగువ కాలువ, గాజులదిన్నే ప్రాజెక్టు కింద సాగు నీటి వనరులున్నాయి. అయితే వాటి నుంచి రైతులకు ఏటా సాగు నీటి సమస్యలు తల్లెత్తుతున్నడంతో వాటి కింద ఉన్న ఆయకట్టును వదులుకొని వాటిని వర్షాధారం కింద పంటలను సాగు చేసుకునే స్థితికి వచ్చారు. ఇలా ఏటా ఈ ప్రాంతంలో కరువు కాటకాలతో అల్లాడే పోయే అన్నదాతకు ఈ ఏడాది కూడా పంట నష్టాలు తప్పడం లేదని పరిస్థితులు వచ్చాయని ఆయా గ్రామాల రైతులు పకృతి వైపరీత్యాలపై దిగాలు చెందుతున్నారు.

## ఎస్‌ఆర్‌బిసి కాల్వకు 8 వేల క్యూసెక్కుల నీరు విడుదల



**పాములపాడు, జూలై 30, ప్రభాతవార్తః** బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఎస్‌ఆర్‌బిసి కాల్వకు 8 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాటు హెడ్ రెగ్యులేటర్ నుంచి బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్దకు 23 వేల క్యూసెక్కుల నీరువచ్చిచేరుతుంది. అక్కడి నుండి కెసిసి ఎస్కేప్ చానల్‌కు 5 వేల క్యూసెక్కులు, విబిఆర్‌కు వెళ్లే తెలుగు గంగ ఉప కాల్వలకు 10 వేల క్యూసెక్కులు, ఎస్సీ ఆర్‌బిసి కాల్వకు 8 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఎఈ దేవేంద్ర తెలిపారు.

## కిడ్నాపర్ల చెరనుంచి బయటపడ్డ బంగారు వ్యాపారి

**- పోలీసుల అదుపులో నిందితుడు**
**- మరో ముగ్గిరి కోసం గాలింపు**



**గూడూరు, జులై 30, ప్రభాతవార్త ః** కోడుమూరు పోలీస్ సర్కిల్లోని గూడూరు పట్టణంలో సోమవారం బంగారు వ్యాపారి డమాం వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు వెంకటేశ్వర్లు తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే దుండగుల ఆచూకి కోసం కోడుమూరు సిఐ ముసురుద్ధీన్, గూడూరు ఎస్.ఐ హనుమంతయ్యలు పోలీసు సిబ్బందితో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కిడ్నాపర్ల చెర నుంచి పోలీసులు 24 గంటలు గడవకముందే బంగారు వ్యాపారి వెంకటేశ్వర్లను మంగళవారం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో పోలీసులు బంధువులకు అప్పగించారు. అయితే కిడ్నాప్‌కు పాల్పడిన నలుగురు వ్యక్తులల్లో ఇప్పటి వరకు ఒకరిని అదుపులోకి తీసుకోగా మరో ముగ్గిరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టుతున్నారు. అయితే ఈ కిడ్నాప్ ఎవ్వరూ చేశారు , వారు ఏ ప్రాంతంకు చెందిన వారు, ఎవ్వరు చేయించారు, దేనిని ఆశించి కిడ్నాప్‌కు పాల్పడ్డారనే విషయాలపై పోలీసుల ధర్యాప్తులో వాస్తవాలు వెల్లడికావాల్సి ఉంది. మొత్తం మీద గూడూరు పట్టణంలో ఎప్పుడూ లేని విధంగా పట్టపగలు వ్యాపారిని అందరూ చూస్తూండగా కిడ్నాప్ చేయడంతో పట్టణ ప్రజలంతా ఉల్కి పడ్డారు. అంతే గాక ఈ కిడ్నాప్ సంఘటనపై స్థానికంగా ఉన్న పలు రకాల వ్యాపార సంస్థలను నిర్వహించుకునే వారంతా భయకంపీతులవుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరో సారి జరుగకుండా స్థానిక పోలీసులు ఆ మేరకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీశైల మల్లన్న సిగన ఎగిసి పడుతున్న.. గంగమ్మ

**: 10 రెడియల్ గేట్ల ద్వారా సాగిపోతున్న కృష్ణమ్మ**

**శ్రీశైలంప్రాజెక్టు, జులై30, ప్రభాతవార్త**
శ్రీశైల మల్లన్న శిగన గంగమ్మ తల్లి ఎగిసి పడుతుంది. జలప్రవాహం బిరబిర తిరుగూతు రిజర్వయర్‌కు చేరుతుంది. లక్షాలాది క్యూసెక్యుల నీరు పరుగు పరుగున జలసవ్వడి చేసుకుంటూ సాగివస్తుంది. ఎగువ జలాశయాలు నిండుకుండలను తలపించడంతో ఎగువన ఉన్నా జూరాల, తుంగభద్రలు పొంగిపోర్లాయి. ఈక్రమంలోనే నీటి ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యాంకు నీటిని విడుదల చేసారు. అత్యదిక క్యూసేక్యుల నీరు జలశయంకు వచ్చిచేరడంతో ఇంజనీర్లు ఎట్టకేలకు రెడియల్ క్రస్ట్‌గేట్లను సోమవారంనాడు తేరచి నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరిగింది. శ్రీశైలం డ్యాం నుండి గంగమ్మ ఉప్పొంగతూ యాత్రికులను కట్టిపడేస్తుంది. కదలిపోతున్న జలదారాలతో రిజర్వయర్ పరిసర ప్రాంతాలన్ని వర్షపు జల్లుతో తడిసి ముద్దాయితున్నాయి. ఈ సుందర దృష్యం చూసేందుకు యాత్రికులు తండోప తండాలుగా శ్రీశైలం డ్యాం వద్దకు తరలివస్తున్నారు. వడివడిగా నాగార్జునుని చెంతకు తరలి వెళ్తు సందర్శకులను చిరుజల్లులతో పలరిస్తుంది. పొంగిపోర్లుతున్న కృష్ణమ్మ అందాలను యాత్రికులు తమ చరవాణిలో బందించుకుంటున్నారు. చిరుజల్లులతో యాత్రికులు తడిసి ముద్ద వుతూ మురిసిపోతున్నారు. జలశయం రహదారి వెంట వాహనలు సందడి చేస్తున్నాయి. సోమవారంనాడు ఇంజనీర్లు మూడు గేట్లను తేరచి నీటిని విడుదల చేయడం జరిగితే అదికాస్త మంగళవారం రోజుకు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద నీరు మరింత పోటేత్తడంతో జలశయం అధికారుల క్రస్ట్‌గేట్ల సంఖ్యా ్యను పెంచి నీటిని దిగువకు సాగనంపుతున్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి ఒక్కోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,91,387 క్యూసెక్యూల నీరు, రెండు విధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 60,999 క్యూసెక్యుల నీరు మొత్తం 2,52,386 క్యూసెక్యుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంతమైన జూరాల గేట్ల ద్వారా 2,61,543 క్యూస్యేక్యుల నీరు, విద్యుత్ ఉత్పత్తి _ గుండా 19,653 క్యూసేక్యుల నీరు, సుంకేసుల నుండి 1,07,246 క్యూసేక్యుల నీరు, మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా 3,88,460 క్యూసేక్యుల నీరు వచ్చిచేరుతుంది. కాగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు డ్యాం నీటిమట్టం 883.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 207.4103 టియంసిలుగా నమొదు అయింది. లక్షాలాది క్యూసేక్యుల నీరు జలశయంకు వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తు డ్యాం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతున్నారు. డ్యాంకు వస్తున్న ఇన్‌ఫ్లో 3,88,460 క్యూసేక్యుల నీరు ఉండగా, నీటి విడుదల 2,52,386 క్యూసెక్యుల నీరు విడుదల అవుతుంది.



## ప్రభుత్వ అధికారి భాద్యతగా తమ విధులు నిర్వర్తించాలి

**- ఎమ్మెల్యే విరుపాక్షి**



**ఆలూరు, జూలై 30, ప్రభాతవార్త :**
ప్రతి ప్రభుత్వ అధికారి తమ విధులను భాద్యతగా నిర్వర్తించాలని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రతిఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తమ విధులను అంకితభావంతో చేయాలని సూచించారు. ప్రజలు పనుల కోసం కార్యాలయానికి వస్తే సకాలంలో వారు చెప్పేవి విని పనులు చేయాలని సూచించారు. అలాకాకుండ ప్రజలకు అందుబాటులో లేకుండ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాల్లో అతిసారా, మలేరియా అంటువ్యాధులు ప్రబలకుండ ఉండేందుకు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, అలాగే మురికి వాడల్లో శానిటేషన్ పనులు చేసి గ్రామాలు శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతిఒక్క అధికారి ప్రోటోకాల్ పాటించాలని ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మండల సర్వసభ్య సమావేశం అని కావున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిడిఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**కర్నూలు మున్సిపల్, జూలై 30, ప్రభాతవార్తః**
నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామని నగర మేయర్ బి వై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలు అన్నారు. మంగళవారం 19వ వార్డులో షిర్డిసాయి నగర్, నజర్ కాలనీ, అయిషానగర్, రాంనగర్ నాల్గవ తరగతి కాలనీల్లో రూ.2 కోట్లతో అంతర్గత డబ్ల్యుబిఎం రోడ్లు అలాగే ముజుందర్ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ నుండి కెసి కెనాల్ యుటి జోహరాపురం రోడ్డు వరకు మేజర్ డిసో ్రజల్ డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. అనంతరం కాలనీల్లో మేయర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మీ, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్ధన్, ట్యాప్ ఇన్‌సె ్రక్టర్ రఫిక్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



G.PULLAIAH COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous)
GPCET
Accredited by AICTE, New Delhi | NAAC Accrediation with 'A' Grade
Accredited by NBA (CSE, ECE, EEE & CE)
Nandikotkur Road, Venkayapalli (V), Kurnool - 518452 Andhra Pradesh, Phone No: 8639756663,69
NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH CATEGORY-B
Applications are invited from eligible students for admission into the following I B.Tech., courses under Category - B (NON - NRI).
Courses: CSE, CAI, ECE, EEE, CE, MEC
Application form can be downloaded from the College website or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the requisite documents is 05-08-2024. Incomplete applications will not be considered. For more details visit college website : www.gpcet.ac.in
Date : 30-07-2024 Sd/- Secretary

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN
(Autonomous)
NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH CATEGORY-B
Applications are invited from eligible students for admission into the following I B.Tech., courses under Category - B(NON - NRI).
Courses: CSE, ECE
Application form can be downloaded from the College website or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the requisite documents is 05-08-2024. Incomplete applications will not be considered. For more details visit college website : www.rcew.ac.in
Date : 30-07-2024 Sd/- Secretary

# విద్యాకమిటీ ఎన్నికలకు రంగం సిద్ధం

**– ఆగష్టు 1న నోటిఫికేషన్, 8న ఎన్నికలు**

**నంద్యాల విద్య, జూలై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. 2024-25 విద్యాసంవత్సరం నుంచి 2 సంవత్సరాల కాలపరిమితి కోసం ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌తో పూర్తి అయిన విద్యాకమిటీ కాల పరిమితి ముగిసి పోయింది. అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలకు ఆగష్టు 1న నోటిఫికేషన్ జారీచేయాలని అదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబివి, మోడల్ స్కూల్, .జిల్లా పరిషత్, మండల పరిషత్ అన్ని పాఠశాలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. 1వ తేదిన మధ్యాహ్నం 2 గంటలకు ఓటరు లిస్టును నోటిష్‌బోర్డుపై డిస్‌ప్లే చేయాలి. అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే ఓటరు లిస్టులోఉండాలి. ఆగష్టు 5న ఓటరు లిస్టులో ఉన్న అభ్యంతరాలుంటే పరిష్కరిం చాలి. సయంత్రం 3 గంటలకు తుది ఓటరు జాబితాను నోటిసు బోర్డులో ఉంచాలి. ఆగస్టు 8న ఎన్నికలు నిర్వహించాలి. చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సభ్యులను ఎన్నుకోవాలి. విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 21 మేరకు ఈ ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉంటుంది. ఎన్నికలు సాధ్యమయ్యేంతవరకు ఏకగ్రీవంగా అయ్యేందుకు చూడాలని లేనిచో చేతులు ఎత్తెపద్ధతిలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించాలి.




మండలంలోని తహశీల్దార్, ఎంపిడిఓలు, ఎంఈఓలు, విఆర్వోలు, విఆర్ఏలు, ఎన్నికలకు అబ్జర్వర్లుగా వ్యవహారిం చాల్సి ఉంటుంది. ఈఎన్నికలు పొలిటికల్ పార్టీలకు సంబంధం లేకుండా నిర్వహించాలి. ఎన్నికల అనంతరం కో-అప్షన్ సభ్యులను కూడ నియమించుకోవాల్సి

## అంబేద్కర్ యూనివర్శిటి కోర్సులు తెలంగాణకే పరిమితమా...



**కర్నూలు విద్య, జూలై 30, ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ కోర్సులు కేవలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం చేయడం సరికాదని కర్నూలు డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సులను 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈవిద్యాసంవత్సరం కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నవారికే ప్రవేశాలు ప్రవేశపెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలోని స్టడి సెంటర్లు మాత్రమే ప్రవేశాలు చేపట్టాలని యూనివర్శిటి రిజిస్ట్రార్ లేకరాయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. అంబేద్కర్ యూనివర్శిటి నోటిఫికేషన్ జారీచేసిన సందర్భంగా ధరఖఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తే అవకాశం లేదని తేలడంతో విద్యార్థులు అయోమయంలో పడ్డారని ఆయన తెలిపారు. దీనిపై యూనివర్శిటి సరైన సమాధానం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు

**కర్నూలు హాస్పిటల్, జూలై 30, ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణకు అండగా ఉండడమే కాకుండా గతంలో ఎన్నడు లేనివిధంగా మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెరుపోగు వెంకటేశ్వర్‌రావు, టిడిపి ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, కర్నూలు పార్లమెంటు ఎసీసెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్‌లు పేర్కొన్నారు. మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాదిగల కృతాజ్ఞత యాత్ర పోస్టర్ విడుదల కార్యక్రమం మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కారా ్యలయం నందు విడుదల చేశారు. కార్యక్రమానికి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ డిపూ ్యటి సిఎం కెఇ కృష్ణమూర్తి, కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వరుల, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్‌లు ముఖ్యులుగా హాజరయి హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు నిర్వహించే మాదిగల కృతజ్ఞతా యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు.

## ఆర్‌యు విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎన్ నరసింహులు



**కర్నూలు విద్య, జూలై 30, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్ నరసింహులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వర్శిటి ఇంచార్జీ వి సి అదేశాల మేరకు రిజిస్ట్రార్ ఉత్తర్వులను అనుసరించి ఆయన బాధ్యతలు స్వీకరించారు. వర్శిటి డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య నరసింహులు గతంలో కూడ (2019-2022) ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అదే సమయంలో వర్శిటీ ఎకనామిక్స్ విభాగ సమన్వయకర్తగా ఆ విభాగ సహాయాచార్యులు డా.ఎన్ శ్రీధర్‌ను నియమించారు. ఇప్పటి వరకు ఎకనామిక్స్ విభాగ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్న అచార్య ఎన్‌టికె నాయక్ వర్శిటి ఇంచార్జీ విసిగా నియమితులు కావడంతో డా.శ్రీధర్‌ను సమన్వకర్తగా నియమిస్తు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించిన ఆచార్య నరసింహులుకు వివిధ విభాగాల అధ్యక్షులు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎట్టకేలకు రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు ప్రభుత్వానికి సరెండర్

**– ఆయన స్థానంలో పయ్యావుల పార్వతి నియామకం**



**నంద్యాల విద్య, జూలై 30, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టరుగా ఉన్న మువ్వా రామలింగంను బదిలీచేస్తు జిఏడిలో రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వ సెక్రెటరీ కోన శశిధర్ జిఓనం.322ను జారీచేశారు. ఆయన స్థానంలో డైరెక్టరుగా ఉన్న పయ్యావుల పార్వతిని నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. మువ్వా రామలింగంపై గతంలో అనేక ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం విచారణ జరపాలంటే పదవిలో ఉంటే విచారణ సాధ్యం కాదంటూ ఆయనను బదిలీ చేసినట్లు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచే ్చంత వరకు జిఏడిలో రిపోర్టు చేయాలని అదేశించారు. గతంలో కర్నూలు, నెలూ ్లరు జిల్లాల్లో విద్యాశాఖాధికారిగా పనిచేశారు. ఆ సమయంలో కూడ పలు అరోపణలు ఎదుర్కొన్నారు.

## సమయపాలన పాటించాలి

**కొత్తపల్లి, జూలై 30, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని ఎంపీడిఓ జవహర్ బాబు హెచ్చరించారు. మంగళవారం మండల పరిదిలోని శివపురం, గుమ్మాడాపురం, ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది గానీ, పంచాయితీ కార్యదర్శులు ఎవరు కూడ విధుల పట్ల అలసత్వం వహించినా సక్రమంగా హాజరుకాకపోయినా సమయపాలన పాటించకపోయినా శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. రిజిష్టరులు, రికార్డులు, హాజరు క్రమం తప ్పకుండా సరిగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో గుమ్మడాపురం సర్పంచ్ నక్క విజయ్‌కుమార్, ఉప సర్పంచ్‌లు బొల్లు శ్రీనివాసులు యాదవ్‌లు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ..



**కోసిగి, జూలై 30, ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యలో మంగళవారం కోసిగిలో జెడ్‌పి పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీని నిర్వహించారు.. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులుర్యాలీగా బయలుదేరి పురవీదుల గుండా వ్యాధులపై అవగాహన కల్పించారు..వైద్య,ఆరోగ్యశాఖ అధికారులైన ఎంపిహెచ్‌వో శ్రీనివాసులువైద్య సిబ్బందితో కలసి సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, అతిసార, కుష్టు వ్యాధులపై డాక్టర్ అభిరూప్ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసార వ్యాధి రాకుండా కాచి చల్లార్చిన నీటినే తాగాలని, క్లోరినేషన్ చేసిన నీటినే ప్రతి ఒక్కరుసేవించాలన్నారు..దోమలు కుట్టుకుండా దోమతెరలను వాడుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనన్నారు.. ముఖ్యంగావంట పాత్రలపై మూతలు పెట్టాలని, ఇంటి ముందు మురికి కాలువల్లో కిరోసిన్‌లాంటి నూనెలను చల్లాలన్నారు..ఇక కుష్టువ్యాధికి సంబందించి స్పర్శలేని, మచ్చలు కానీ, రాగి రంగుగల మచ్చలు ఉంటే అది కుష్టు వ్యాధికి నాంధి కావచ్చనా ్నరు..వెంటనే డాక్టర్‌ను కలసి తగిన మందులను, ఎడిటి బహుళ ఔషద చికిత్స ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చున్నారు..ఈ అవగాహన ర్యాలీలో హెల్త్ సూపర్‌వైజర్ ఉదయ్‌కుమార్, యామిని, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

## రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు,నీలి రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి

**దేవనకొండ,జూలై 29,ప్రభాతవార్త**

రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు,నీలి రంగు జిగురు అట్టలను ఎకరాకు 30వరకు పెట్టుకోవాలని వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 60వేల ఎకరాలలో పత్తి,వేరుశనగ,కంది,ఉల్లి తదితర పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మండలంలో తక్కువ వర్షపాతం ఉండడం వలన రసం పీల్చు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. మొదటగా వేపనూనె 5ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వేరుశనగ పంటలో పచ్చపురుగు/లద్దె పురుగు నివారణకు వరితౌడు 10కేజీలు,పొడి బెల్లం 2కేజీలు,సైహాలోత్రిన్ 5శాతంఈసి 250ఎంఎల్ లేదా నుఫెనురోన్ 5.4శాతం ఈసి కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలన్నారు. మొదటగా వేపనూనె 1000పిపిఎం 5ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ షర్మిలకు ఘన వీడ్కోలు



**తుగ్గలి,జూలై 30,ప్రభాతవార్త**

తుగ్గలి మండలంలో తహశీల్దార్ షర్మిల చేసిన సేవలు ఎనలేనివని డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి,మండల సర్వేయర్ గాదిలింగప్పలు అన్నారు. ఎన్నికల విధులపై వచ్చిన తహశీల్దార్ షర్మిల విజయవంతంగా విధులు నిర్వహించి బదిలీపై వారి సొంత జిల్లాకు వెళ్తున్న సందర్భంగా మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది మంగళవారం ఘనవీడ్కోలు సభను నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. తక్కువ కాలంలోనే సిబ్బందితో కలిసి పనిచేసిన విధానాన్ని ప్రతిఒక్కరితో కలిసిపోయే మంచితనాన్ని,ఎన్నికల అనుభవాలను సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఆరునెలల వ్యవధిలోనే సిబ్బందితోనే కాక ప్రజలతోను మంచి తహశీల్దార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రంగన్న,విఆర్ఓలు నాగేంద్ర,కాశీ రంగస్వామి,వెంకటరాముడు, రెహమాన్,రంగన్న,రామాంజనేయులు,కిరణ్,లక్ష్మి,నాగలక్ష్మితో పాటు డీలర్లు చంద్రన్న, కారెన్న, సుంకన్న, మరింతమంది పాల్గొన్నారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై30,ప్రభాతవార్త**



శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణం లోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ప్రతి రైతు పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

**దేవనకొండ,జూలై 30,ప్రభాతవార్త :**




ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేసిన రైతులు పంటనమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్‌బాబు అన్నారు. పంట నమోదు చేయించుకోవడానికి రైతు పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్,1బి అడంగల్,రైతు ఆధార్ కార్డు జిరాక్స్,రైతు బ్యాంకు పాస్‌పుస్తకం జిరాక్స్‌లను డాక్యుమెంట్లను మీ గ్రామ పరిధిలో ఉన్నటువంటి రైతుసేవ కేంద్రంలో తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. లేనిచో వారి పంట నమోదు చేయడం ఇబ్బందికరంగా ఉంటుందని కావున ప్రతి రైతు సహకరించి పంటనమోదు చేయించుకోవాలని సూచించారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై30,ప్రభాతవార్త**



లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## అక్రమ మద్యం స్వాధీనం..వ్యక్తి అరెస్ట్..

**కోసిగి, జూలై 30, ప్రభాతవార్త**



కోసిగి మండల పరిధిలోని తుంగభద్ర నది సమీపంలో ఉన్న పులికనుమ ప్రాజెక్టు పంప్‌హౌస్ సమీపంలో ద్విచక్ర వాహనంపై అక్రమ మద్యంతో వస్తున్న బూగేని గోపాల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుండి కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట ్లను స్వాధీనంచేసుకున్నట్లు సెబ్ సిఐ మహాబూబ్‌బాష తెలిపారు.. మంగళవారం సెబ్ ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బందితో కలసి రాబడిన సమాచారంమేరకు అక్రమ మద్యంతో వస్తున్న గోపాల్‌పై దాడి చేయడం జరిగిందన్నారు.. ఇందులో భాగంగా అతని నుండి కర్ణాటక టెట్రాప్యాకెట్లు 10బాక్సులు అనగా సుమారు 960 ఒరిజినల్ ఛాయిస్ డిప్స్ ప్యాకెట ్లను స్వాధీనం చేసుకుని గోపాల్‌ను అరెస్ట్ చేసిరిమాండ్‌కు పంపినట్లు సెబ్ సిఐ బాష తెలిపారు.. ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు..

## జీఓనంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలి

**పెద్దకడుబూరు,జూలై 30,ప్రభాతవార్త**



విద్యారంగాన్ని కాపాడుకునేందుకు జీఓ నంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న,మండల అధ్యక్ష,కార్యదర్శులు శివకుమార్,ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మహేష్‌కుమార్,ఎంపిడిఓ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్,మండల విద్యాధికారులు సువర్ణ సునియం,రామ్మూర్తిలకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణలో భాగంగా జీఓ నంబర్ 117ను రద్దు చేయాలని ప్రీప్రైమరీతో పాటు ఒకటి నుండి ఐదు తరగతులు ఒకే పాఠశాలలో నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమలు చేయాలన్నారు. హైస్కూల్ నందు తెలుగు,ఇంగ్లీష్ మీడియం సమాంతరంగా నిర్వహించాలని నాన్ టీచింగ్ స్టాఫ్‌ను భర్తీ చేయాలని వారు కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి టిడిపి ప్రభుత్వం చొరవ చూపాలని లేకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆద్వర్యంలో దశల వారిగా పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ సమస్యలను జిల్లా,రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర,శంకర్ నాయక్,హుస్సేనప్ప,మల్లికార్జున,భాష తదితరులు పాల్గొన్నారు.

## 25 తెలంగాణ మద్యం బాటిళ్ళు పట్టివేత

**నందికొట్కూరు,జూలై 30,ప్రభాతవార్త:**



నందికొట్కూరు పట్టణంలోని సుబ్బారావు పేటలో టి.లోకేశ్వరుడు అనే వ్యక్తి ఇంట్లో 25 తెలంగాణ మద్యం బాళ్ళను పట్టుకున్నట్లుగా సెబ్ ఇన్స్‌పెక్టర్ బి.సీతారామిరెడ్డి తెలిపారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు నంద్యాల డిటియఫ్ బృందం వారితో కలిసి దాడులు నిర్వహించి 14 యం.సి.డొవెల్స్ విస్కీ బాటిళ్ళు, 11 ఇమ్పీరియల్ బ్లూ విస్కీ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా సి.ఐ. తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటియఫ్ నంద్యాల సి.ఐ. విజయ్‌కుమార్,ఎస్సైలు నాగార్జున, మోహన్‌క్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్ ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపిక

**– ప్రిన్సిపాల్ సుజన**

**పగిడ్యాల, జూలై 30,ప్రభాతవార్త :**



పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్ ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుజన మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ గుంపుల యశ్వంత్ నూజివీడు కా ్యంపస్ ట్రిపుల్ ఐటిలో సీటు రాగా,కె.నవ్యకళ ఒంగోల్ ట్రిపుల్ ఐటికి క్యాంపస్‌లో సీటు రావడం జరిగిందనీ అన్నారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. చక్కటి పాఠ్యప్రణాళిక ఉపాధ్యాయ బృందం అంకిత భావంతో వల్ల ప్రతి సంవత్సరం ట్రిపుల్ ఐటికి , ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ ఏపి మోడల్‌స్కూల్ విద్యార్థులు సాధిస్తున్నారనీ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## విద్యార్థులు పొగాకు సంభంధిత వ్యసనాలకు దూరంగా ఉండాలి

**నందికొట్కూరు,జూలై 30,ప్రభాతవార్త:**




విద్యార్థులు పొగాకు ఇతర మత్తు పదార్థాలకు సంభధించి దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు సలీంబాష తెలిపారు. మంగళవారం స్తానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల(కోట) ్ఙనందు టోఫి(టొబాకో ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్స్‌ట్యూషన్స్) అనే తొమ్మిది అంశాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అదేశాల మేరకు పొగాకు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రాధానోపాధ్యాయులు మాట్లాడుతు ప్రభుత్వం పాఠశాలలను పొగాకు రహిత విద్యాలయాలుగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నదని, పాఠశాలకు 300 అడుగుల లోపల పొగాకు ఉత్పత్తులు, అమ్మడం నిషేధమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాలమ్మ, లలితమ్మ, సరోజినీదేవి, శంశాద్‌బేగం, వెంకటరమణ, మల్లికార్జునరెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్ర పాలకుడికి ప్రదోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై30,ప్రభాతవార్త**



శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేష పూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామి వారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామి పూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## ప్రమాదాల అంచున విద్యుత్ స్థంబాలు



**కొత్తపల్లి, జూలై 30, ప్రభాతవార్తః** సరిగా స్థంబాలు వేయనందున కురుస్తున్న ఏడతెరిపిలేని వర్షాల కారణంగా మండలంలోని అయా గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు నేలవాలుతున్నాయి. మండల పరిధిలోని లింగాపురం కొత్తమడుగుల గ్రామాల రహదారిలో మామిడితోట సమీపంలో రోడ్డు పక్కనున్న విద్యుత్ స్థంబాలు రోడ్డుపై పడేంతగ ఒరిగి ఉన్నాయి. రోడ్డుపై వెళ్లె ప్రయాణికులు పొలాలకు వెళ్లె రైతులు ఎప్పుడు కిందపడతాయో ఏవరికి ఏమి అవుతుందోనని అందోళన చెందుతున్నారు. అదేవిధంగా దుద్యాల గ్రామ సమీపంలో కొత్తమడుగుల వెళ్లె రహదారిలో ఎస్ఈడబ్ల్యు పిసిషెడ్ వద్ద పొలాల్లోని విద్యుత్ స్థంబాలు నేలవాలుతున్నాయి. దీంతో పొలాలకు వెళ్లె రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. నెలరోజులు గడుస్తున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా విద్యుత్ స్థంబాలను పునరుద్దరించాలని కోరుతున్నారు.

## చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు అవసరం - డాక్టర్ఎం.కిరణ్కుమార్



**ఆదోనిలీగల్, జూలై30, ప్రభాతవార్త;** ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరంఉందని పట్టణంలో సాష నర్సింగ్ హోం ఆస్పత్రి అధినేత డాక్టర్ యం.కిరణ్కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నీరు కలుషితం అవుతున్న నేపథ్యంలో వేడి చేసి చల్లార్చిన నీటినే పిల్లలకు తాపాలన్నారు. దోమలు బెడద నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. దోమతెరలను వాడి జబ్బుల నుంచి రక్షణ పొందాలన్నారు. దగ్గు,జలుబు, జ్వరం ఉన్నట్లు అనిపిస్తే వెంటనే పిల్లల డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రమాదకరమన్నారు. అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.

## బైక్ను ఢీ కొన్న కారు-బైకిస్టుకు రక్తగాయాలు



**వెల్దుర్తి,జులై30,ప్రభాతవార్త :** వెల్దుర్తి జాతీయ రహదారిలో మంగళవారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో బైకిస్టు కురువ రామాంజనేయులు తలకు,ముఖంపై,కాలి మెడమకు రక్తగాయాలు అయ్యాయి.ఇతను వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డు కొండ ప్రాంతంలో నివాసముంటున్నాడని తెలిసింది. స్థానికులు 108 అంబులెన్స్కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్, సిబ్బంది అక్కడకు చేరుకొని అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

## అనుమతి లేకుండా పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు



**కొత్తపల్లి, జూలై 30, ప్రభాత వార్తః** ప్రభుత్వ అనుమతులు లేకుండా పురుగుల మందులు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మహేష్ హెచ్చరించారు. ఆయన మంగళవారం మండ లంలోని సింగరాజు పల్లి గ్రామంలో లక్ష్మన్న అనే వ్యక్తి అనుమతులు లేకుండా విక్రయి స్తునా ్నడన్న సమాచారంతో పోలీస్ సిబ్బందితో కలిసి దాడిచేశారు. ఆయన వద్ద ఉన్న పురుగుమందులు స్వాధీనం చేసుకున్నామ న్నారు. పూర్తిస్థాయిలో విచారిస్తున్నామని సరైన పత్రాలు చూపకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారి నరసింహా, పోలీస్ సిబ్బంది ఆశ్వక్, మహిళా పోలీస్ జ్యోతిలక్ష్మీ, వ్యవసాయ సహాయకులు రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గులాబీరంగు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వెల్దుర్తి,జులై30,ప్రభాతవార్త :** రైతులు గులాబీరంగు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ ఏడిఏ మోహన్విజయ్కుమార్,ఏఓ అక్బర్బాషలు అన్నారు.మండలంలోని వెల్దుర్తి,గోవర్ధనగిరి, సూదేపల్లి,బింగిదొడ్డి,గ్రామాల్లో మంగళవారం కంది,ప్రత్తి,ఆముదం,వేరుశనగ పంటలను వారు పరిశీలించారు.ప్రత్తిపంటలో పచ్చదోమ ఆశించడం గమనించారు.రైతులు ఆసిటామిప్రిడ్,ఫ్లోనికామిడ్, అసిఫేట్ మందును వేపనూనెలో కలిపి ఈ మూడింటిలో ఏదో ఒకటి పిచికారి చేయాలన్నారు.ఇటీవల గులాబీరంగు పురుగు ఎక్కువగా వస్తుందన్నారు.ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు అమర్చి పురుగు ఉధృతిని తెలుసుకొని,ప్రత్తి పొలంలో గుడ్డి పూలను గుర్తించినట్లయితే తద్వారా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొదటి దశ గులాబీరంగు నివారణకు ప్రొఫెనోపాస్ మందును వేపనూనెతో కలిపి పిచికారి చేయాలన్నారు.వేరుశనగ పంటకు లద్దెపురుగు ఆశించినట్లయితే ఫ్లూబెండమైడ్(లేదా) క్లోరాంత్రనిలిప్రోల్ పురుగు మందును వేపనూనెలో కలిపి సాయంకాలం వేళ పిచికారి చేయాలని వారు రైతులకు సూచించారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది కలాం,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్కు సన్మానం



**వెల్దురి ,జులై30,ప్రభాతవార్త :** ఎన్నికల ముందు బదిలీల్లో భాగంగా సత్యసాయి జిల్లా నుంచి వెల్దుర్తి తహశీల్దార్గా వచ్చిన అనంతఆచారి మంగళవారం ఎక్కడి నుంచి ఇక్కడకు వచ్చారో అదే జిల్లాకే బదిలీ అయ్యారు.ఈయన బదిలీ సందర్భంగా డిటి ధనుంజయరెడ్డి ఆధ్వర ్యంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది,డీలర్లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.వారు తహశీల్దార్ అనంతఆచారిని శాలువ,పూలమాలలతో సన్మానించారు.విధి నిర్వహణలో తామందరితో కలిసిపోయి పనిచేయించుకున్నారని రెవెన్యూ సిబ్బంది గుర్తుచేసుకున్నారు.తనకు విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తహశీల్దార్ మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో డిటి ధనుంజయరెడ్డి,సర్వేయర్ హేమంత్రెడ్డి,ఆర్ఐ మస్తాన్,విఆర్వోలు బి.వి.రమణారెడ్డి, ఉమ్మన్న,మౌలాలి,యల్లక్రిష్ణ,రామక్రిష్ణ,ప్రసాద్బాబు,మద్దిలేటి,పద్మ,జూనియర్ అసిస్టెంట్ మేరి,సిబ్బంది మనోహర్,రవి,శ్రావణ్,డీలర్లు గోపి,రమణాచారి,గ్రామసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీలో సీటు పొందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**ఆదోనిటౌన్, జూలై30, ప్రభాతవార్త;** ఈ యేడాది ట్రిబుల్ ఐటీలో సీటు పొందిన విద్యార్థులకు మంగళవారం ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించారు. స్థానిక ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, అభినందన శుభాకాంక్షలు కార్యక్రమాన్ని ఎస్టీయూ ఆదోని పట్టణ శాఖ అధ్యక్షులు కె.రవి అధ్యఓతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను గుర్తించుకొని, తల్లిదండ్రుల ఆశయ సాధన అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరంలో ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు బహుమానంగా ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.రమేష్నాయుడు మాట్లాడుతూ ప్రతతి విద్యార్థి ఉన్నతమైన స్థానానికి ఎదగాలంటే కష్టపడి చదవాలన్నారు. అలాగే విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోనే విద్యార్థ్ధకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు.

## కేజీబీవీ ప్రిన్సిపాల్ను సస్పెండ్ చేయాలి - ఏఐఎస్ఎఫ్



**బేతంచెర్ల, జూలై 30, ప్రభాతవార్త:** స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్గా వ్యవహరిస్తున్న అబిదాబేగంను ససె ్పండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి ప్రదీప్లు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేజీబీవీ ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తున్న అబిదాబేగం ప్రభుత్వ ఉద్యోగినని మరిచిపోయి తానే ఒక నియంతాల వ్యవహరిస్తూ ఇష్టమొచ్చినట్లు నిబంధనలు పెడుతూ విద్యార్థులను అర్థాకలితో ఇబ్బందులు పెడుతుందని వారన్నారు. తనకు ఎవరు ఎదురు చెప్పినా నానా రకాలుగా వేధింపులకు గురిచేస్తూ కిందిస్థాయి సిబ్బందిని తన చెప్పుచేతుల్లో పెట్టుకుని విద్యార్థులను ఎవరు కలవకూడదని, మాట్లాడకూడదని, ఇక్కడ ఉన్నటువంటి సమస్యలు ఎవరికి తెలియకూడదని హుకుం జారీ చేస్తుందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు సమస్యల పై ప్రిన్సిపాల్ను కలవడానికి వెళితే ఎప్పుడు అందుబాటులో లేరని ఏమైనా అడిగితే తాను కలెక్టరేట్లో ఉన్నానని సాకులు చెబుతున్నారన్నారు. ఒకవైపు హాస్టల్లో అడ్మిషన్లు జరగక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రిన్సిపాల్ మాత్రం వేలాది రూపాయలకు సీట్లు అమ్ముకుంటున్నారని వారు ఆరోపింఆచరు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టకుండా కడుపులు మడుస్తుందని దీని పై గతంలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స మానిటరింగ్ కమిటీ సభ్యులు సైతం ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. హాస్టల్లో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రిన్సిపాల్కు తొత్తులుగా వ్యవహరిస్తున్నరన్నారు. పాఠశాలలోని సమస్యలను బయట ఎవరికైనా చెబితే నీ టీసీ ఇచ్చి పంపిస్తామని బెదిరింపులకు దిగడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాది మంది విద్యార్థులు ఉన్న హాస్టల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగాలేక విద్యార్థులు అనేక రోగాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడులేని విధంగా ఇష్టమొచ్చినట్లు నిబంధనలు పెట్టి విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులను రోడ్డు పైనే కాపలా మాదిరిగా వేచి ఉండే విధంగా వ్యవహరిస్తుందని వారన్నారు. దీని పై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ అబిదాబేగంను సస్పెండ్చేసి హాస్టల్లో పనిచేసే నాన్టీచింగ్ స్టాఫ్ మీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కేజీబీవీ పాఠశాలలో జరిగే అవినీతి పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కార్తీక్, అనిల్, ప్రసన్న కుమార్, ఇంతియాజ్, సురేంద్ర, మహమ్మద్లు ఉన్నారు.

## నీటి ట్యాంక్ చుట్టు ఉన్న ముళ్లపొదలు తొలగింపు

**గోనెగండ్ల జూలై 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో గ్రామానికి తాగునీటి సరఫరా చేసే ట్యాంక్ల చుట్టు ఉన్న ముళ్ళపొదలను,పిచ్చిమొక్కలను తొలగించినట్లు గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్కుమార్ తెలిపారు.మంగళవారం పంచాయతీ సిబ్బంది తొలగించింది.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ చుట్టు దోమలు,ఈగలు,విషపురుగులు ఉండకుండా చేసేందుకు గాను ముళ్లపొదలను,పిచ్చిమొక్కలను తొలగించామన్నారు.అలాగే ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయించినట్లు తెలిపారు.ప్రస్తుతం అంటు రోగాలు ప్రభలే సీజన్ కావడంతో గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.అలాగే పారిశుద్యం పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలోని ప్రతి వీదికి శుద్ది చేసిన మంచి నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్,అడ్వకేట్ చం ద్రశేఖర్,వెంకటేశ్వర్లు,అనిల్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోనెగండ్లలో డెంగ్యూ దోమలు సర్వే చేసిన జిల్లా మలేరియా అధికారులు

**గోనెగండ్ల జూలై 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని మూడు సచివాలయం పరిధిలోని జిల్లా మలేరియా అధికారులు డెంగ్యూ అనుమానితిని ఇంట్లో అలాగే ఆ వీధిలో దోమలు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా సూపర్వైజర్ అస్లామ్,భాస్కర్రెడ్డి, బాలమద్దయ్య మాట్లాడుతూ సోమవారం ఒకటి అనుమానిత డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్యసిబ్బంది దోమల సర్వే నిర్వహిస్తున్నమన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న దోమలను,వాటి లార్వాలను గుర్తించామన్నారు.ఇందులో ఎక్కువగా వైరల్ ఫీవర్కు సంబంధించిన దోమలు ఉన్నట్లు వారు తెలిపారు.ఒకటి,రెండు చోట్ల డెంగ్యూ మలేరియాకు సంబంధించిన దోమలు ఉన్నట్లు గుర్తించిమన్నారు.అలాగే ఇంటింటికి వెళ్లి లార్వ,నీరు నిలువ ఉన్న డ్రమ్ములను,గచ్చులను పరిశీలించారు.అపరశుభ్రంగా ఉన్న నీటిని చల్లివేశారు.అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూపర్వైజర్ హనుమంతు,సుధాకర్,ఏఎన్ఎం ప్రమీల,మాధవి పాల్గొన్నారు

## ఎన్నికల హామీలను అమలు చేయాలి - వైసీపీ నాయకులు



**బేతంచెర్ల, జూలై 30, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు మాటలు చెప్పి ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని అమలు చేయాలని నగర పంచాయతీ ఛైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి, మాజీ వక్ఫ్బోర్డు డైరెక్టర్ ముర్తుజావలి, మాజీ గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్రెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం నందు వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో అమ్మకు వందనం, రైతుకు పెట్టుబడి సాయం, బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ వంటి అనేక హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తరువాత వాటిని అమలు చేయడం మరిచారన్నారు. ఇప్పటికే రైతులు సాగు మొదలు పెట్టారని, విద్యార్థులు పాఠశాలల్లో చేరారని అయినప్పటికి ప్రభుత్వం వాటి పై దృష్టిపెట్టడంలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సాకులు చెప్పకుండా ముందుకు వెళ్లాలని హితవు పలికారు. పత్రికలు సైతం ప్రభుత్వానికి ఈ విషయాన్ని గుర్తు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వారితోపాటు మురళీకృష్ణ, ఖాజా హుస్సేన్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, బుగ్గన భాస్కర్రెడ్డి, మద్దిలేటిస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ సీతారామచంద్రుడు, సొసైటీ డైరెక్టర్ రుద్రవరం నారాయణ తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలి



**ఆదోనిలీగల్, జూలై30, ప్రభాతవార్త;** మైనార్టీ నాయకులు ఉమ్మిసలీం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డిపై కొన్ని ఆరోపణలు, సవాళ్లు విసరడం జరిగిందని, ఇలాంటి సమావేశాలు పెట్టి నాయకులను రెచ్చగొట్టడం సరైనది కాదని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థి డాక్టర్పార్థసారథి వైసీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డిపై అనేక విమర్శలు, ఆరోపణలు చేయడమేగాక బూతులు కూడా మాట్లాడిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఎన్నికల సమయం దాటిపోయింది. నియోజకవర్గ ప్రజలు కూటమి అబ్యర్థికి పట్టం కట్టారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలను పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. సాయిప్రసాద్రెడ్డి కూడా మీడియా సమావేశాల్లో నియోజకవర్గ అభివృద్ధికి పార్థసారథికి అన్నివిధాలా సహకారం ఇస్తామని చెబుతున్నాడన్నారు. ఇలాంటి తరుణంలోసాయిప్రసాద్రెడ్డిపై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం, సవాళ్లు విసరడం సమంజసం కాదన్ననరు. ఇప్పటికైనా ఉమ్మి సలీం హుందాగా ప్రవర్తించి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## నలుగురు సారా విక్రేతలు అరెస్ట్ - 40 లీటర్ల సారా స్వాధీనం

**బేతంచెర్ల, జూలై 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూటుపల్లె, సీతారామాపురం గ్రామాలకు చెందిన నలుగురు సారా విక్రేతలను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య, హెడ్కానిస్టేబుల్ మాసుంబాషాలు తెలిపారు. హెడ్కానిస్టేబుల్ మాసుంబాషా వివరాల మేరకు గూటుపల్లెకు చెందిన బాలరాజు, ఇద్దరు మహిళలు గ్రామంలో నాటుసారా విక్రయిస్తుండగా సమాచారం మేరకు దాడిచేసి వారి అదుపులోకి తీసుకుని ఒక్కొక్కరి వద్ద నుండి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే సీతారామాపురం గ్రామానికి చెందిన మాదన్న అనే వ్యక్తిని అరెస్ట్చేసి అతని వద్ద నుండి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. నలుగురి పై కేసు నమోదుచేసి రిమాండ్కు పంపినట్లు వారు తెలిపారు.

## సొదరదిన్నెలో ఉచిత మెడికల్ క్యాంపు



**కోవెలకుంట్ల, జూలై 30,ప్రభాతవార్త :** సొదరదిన్నెలో శాంతి రాం అసుపత్రి అద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాట్లు చేశారు. ఈక్యాంపులను గ్రామ సర్పంచు మధసూదనరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. అన ంతరములో గ్రామంలో బిపి. షగరు, ఇతర వ్యాదులకెఉ అలాగే సీజనల్ వ్యాదులను పరిక్షించి ఉచితముగా మందులను పంపినీ చేశారు.అలాగే దీర్ఘకాలిక వ్యాదులకు పరీక్షల నిమిత్తము నంద్యాల శాంతిరాం అసుపత్రికి రెఫర్ చేశారు.

## విద్యార్థులకు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ



**కౌతాళం రూరల్, జూలై30, ప్రభాతవార్త;** కౌతాళంలోని కన్నడ పాఠశాలలో ఎంఈఓ శోభారాణి ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ పాల్ దినకర్ చేతులమీదుగా విద్యార్థులకు ఉచిత స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సూచన మేరకు స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ను తనిఖీ చేసి ఆర్జేడీ శ్యామూల్పాల్



**బేతంచెర్ల, జూలై 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోరుమానుకొండ సమీపంలో ఉన్న మోడల్స్కూల్ను కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్యామూల్పాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నాగరాజును పాఠశాల ఉత్తీర్ణత శాతం, విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ, అదనపు తరగతుల గురించి ఆయన ఆరా తీశారు. అలాగే స్టూడెంట్ కిట్ల పై విస్తృతంగా చర్చించారు. ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్ అవకాశాలను గురించి వివరించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. అలాగే పాఠశాల అభివృద్ధి కోసం పనిచేసి విద్యార్థులతోపాటు తల్లిదండ్రులతో మెప్పు పొందాలని సూచించారు. అనంతరం ఎంఈవో సోమశేఖర్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. గతంలో ఎన్నడులేని విధంగా ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు ఇంటర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. వారితోపాటు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## శాఖాంబరి అలంకారంలో అమ్మవారు

**వెల్దుర్తి,జులై30,ప్రభాతవార్త :** స్థానిక కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవారు శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వేదపండితుల మ ంత్రోచ్చరణల నడుమ అమ్మవారికి కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఆర్యవైశ్యసంఘం కమిటీ సభ్యులు కుటుంబసమేతంగా హాజరై పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.భక్తులందరికి తీరుప్రసాదాలు అందించారు.



# కర్నూలు, నంద్యాల సోనమసూరి బియ్యం ఎగుమతికి చర్యలు తీసుకోవాలి

- పాణ్యం ఉద్యాన పూలతోటలు, నర్సరీలకు కేంద్రం ప్రోత్సాహం ఇవ్వాలి

-కేంద్ర వ్యవసాయ పరిశ్రమల మంత్రులను కోరిన ఎంపీ డా.బైరెడ్డి శబరి

**నంద్యాల, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు, నంద్యాల సోనమసూరి బియ్యం ఎగుమతికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా పాణ్యం ఉద్యాన పూల తోటలకు నర్సరీల అధునికరణ కోసం రైతులను కేంద్రం ప్రోత్సహించేందుకు కృషిచేయాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడి శబరి కోరారు. గత ఐదేళ్ళలో కర్నూలు సోన, నంద్యాల సోన మసూరి బియ్యం ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూసిందని ఎంపీ తెలిపారు. మంగళవారం లోక్ సభలో కేంద్ర వ్యవసాయ పరిశ్రమల శాఖ మంత్రుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు కర్నూలు, నంద్యాల సోన ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద ఏమైనా డేటా ఉందా అని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా పాణ్యం నర్సరీలకు ముఖ్యమైన ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించిందా ఉద్యాన పంటల సాగు అభివృద్ధికి ప్రోత్సహించిన వివరాలు పాణ్యంలో నర్సరీ పరిశ్రమకు మద్దతు ఇవ్వడానికి మెరుగుపరచడానికి ప్రభుత్వ రాయితీలు, పెట్టుబడులు, అధునిక పద్ధతుల్లో కొత్త వంగడాల ఉత్పత్తికి అమలు, అవకాశాలు వివరించాలని కోరడం జరిగింది. రైతుల్లో విశ్వాసాన్ని పునరుద్దరించానికి వ్యవసాయ స్థాయి ఆర్థిక వ్యవస్థను (వ్యవసాయ లాభాలు) పెంపొందించడం వ్యవసాయశాఖ యొక్క లక్ష్యాలలో ఒకటి అని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పేర్కొనడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు జిల్లాలతో సహా, 25 రాష్ట్రాల్లోని 194 గుర్తించబడిన జిల్లాల్లో ఎన్ఎఫ్ఎస్ఎం-రైస్ కార్యక్రమం అమలు చేయబడుతుందని ఎన్ఎఫ్ఎస్ఎం-వరి కార్యక్రమం కింద క్లస్టర్ ఫ్రంట్ లైన్ ప్రదర్శనలు క్రాసింగ్ సిస్టం అధారిత ప్రదర్శనల ద్వారా తాజా పంట ఉత్పత్తి రక్షన సాంకేతికతలు ప్రచారం చేయబడుతున్నాయని వీటిలో కొత్తగా విడుదలయిన రకాలు/ సంకరజాతులు, ఒత్తిడి తట్టుకొని/ వాతావరణాన్ని తట్టుకోగల రకాలు, బయో ఫోర్టిఫైడ్ రకాలు ఉన్నాయన్నారని తెలిపారు. ఐఎన్ఎం అండ్ ఐపిఎం పద్ధతులు నీటి సమర్థవంతమైన వినియోగం కోసం నీటి పొదుపు పరికరాలను ప్రోత్సహించడం సాంస్కృతిక కార్యకలాపాల కోసం మెరుగైన వ్యవసాయ పనిముట్లు/ సాధనాలు రైతుల సామార్థ్యాని ౨ పెంపొందించడంపై కూడ దృష్టి కేంద్రికరించబడిందని తెలిపారన్నారు. ఎన్ఎఫ్ఎస్ఎం-వరి కార్యక్రమం కింద రైతుల సామార్థ్యం పెంపుదల కింద పంట ఉత్పత్తి పద్ధతులు అవగాహనపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారన్నారు. వ్యవసాయం అండ్ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవివై) కింద రాష్ట్ర నిర్ధిష్ట అవసరాలు/ ప్రాధాన్యాల కోసం రాష్ట్రాలకు సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారన్నారు. మసూరి బియ్యం యొక్క ప్రతే ్యక ఉత్పత్తి డేటాను వ్యవసాయ అండ్ రైతుల సంక్షేమశాఖ నిర్వహించదు. కానీ ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించిన ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా మసూరి బియ్యం ఈవిధంగా ఉందన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల్లో మసూరి బియ్యం ఉత్పత్తి అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నంద్యాల జిల్లా పాణ్యం మండల ఉద్యానవన పూలపెంపకం నర్సరీలకు మంచి అవకాశాలు కలిగి ఉందని ఈప్రాంతంలోని మెజార్టీ వరి రైతులు ఈనర్సరీల ద్వారా తమ ఆదాయాన్ని భర్తీ చేసుకుంటున్నారన్నారు. మిషన్ ఫర్ ఇంటిగ్రెటెడ్ డెవలప్‌మెంట్ అఫ్ హార్టికల్చర్ (ఎంఐడిహెచ్) కేంద్ర ప్రయోజిత పథకం 2014-15 పండ్లు, కూరగాయలు, వేరు మరియు దుంప పంటలు, పుట్టగొడుగులు, సుగంధ ద్రవ్యాలు, పూవ్వులు, సుగంధ మొక్కలు, కొబ్బరి, జీడి, కోకో మరియు వెదురుతోకూడిన ఉద్యానరంగం యొక్క సమగ్ర



వృద్ధికి అన్ని రా ్రష్టాలు మరియు యూటిలు ఎంఐడిహెచ్ పరిధిలోకి వస్తాయని నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి పంపిణి కోసం ఖర్చుతో కూడిన పండ్ల పంటల నాటడం కోసం కొత్త హైటెక్ నర్సరీలు, చిన్న నర్సరీలు, టిష్యుకల్చర్ యూనిట్‌లు ఇప్పటికే ఉన్న టిసి యూనిట్లు అప్‌గ్రేడ్ చేయడానికి ఎండిఐడిహెచ్ కింద సహాయం అందించబడుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రి తెలిపినట్లు ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి :- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, జూలై 30, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో సిసిరోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ గ్రామంలో సిసిరోడ్లకు భూమిపూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షిని వైకాపా నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యక్తుల అక్రమ రవాణాను అరికట్టాలి



**నందికొట్కూరు, జూలై 30, ప్రభాతవార్త:** వ్యక్తుల అక్రమ రవాణాను అరికట్టాలి అలాగే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం.ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణంలో వ్యక్తులు, ప్రజలు అక్రమ రవాణా గురించి చట్టాలలో భాగంగా 1872లో వచ్చిన 370 ఏ.బి.సి.డి. సెక్షన్ల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే అక్టోబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ రాజీ ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవచ్చునని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.వెంకట్రాముడు, నాగశేఖర్‌రెడ్డి, క్రిష్ణకిషోర్, లేబర్ ఆఫీసర్, ఐ.సి.డి.యస్. సోషల్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు

## సామాగ్రిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి : టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి



**మాధవరం(మంత్రాలయం), జూలై 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న జిఆర్‌పి పంప్‌హౌస్‌లో రూ.లక్షల విలువైన సామాగ్రిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి పోలీసులు, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయనపాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలిగించే పనులు ఎవరు చేసినా సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులతో రైతుల పొలాలకు సాగునీరు అందించాలన్నారు. విలువైన సామాగ్రిని ధ్వంసం చేసిన సంఘటనలో ఇరిగేషన్ అధికారులు, పోలీసులు విచారణ చేసి నిందితులపై కఠిన చర ్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాబట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించరాదని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, విజయరామిరెడ్డి, అబ్దుల్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మన విద్యా వ్యవస్థ ఎటువైపు పయనిస్తుంది

-పోలీస్ చేతిలో లాఠీ, టీచర్ చేతిలో బెత్తం లేక సమాజం గతి తప్పుతుందా..?

**నంద్యాల విద్య, జూలై 30, ప్రభాతవార్త:** సమాజంలో గురువుపాత్ర గొప్పదని పేర్కొంటారు. తల్లితండ్రి, గురువు, దైవం అంటారు. విద్యార్థుల మేలు కోరి ప్రవర్తించే ఉపాధ్యాయులపై విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు దాడులకు పాల్పడడం విద్యావ్యవస్థను ఎటువైపు పయనింప చేస్తున్నారో పాలకులు అంటూ విదా ్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు. గురువులకు తెలియని కొత్త బ్రతుకు పాఠాలు ప్రభుత్వాలు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు నేర్పుతున్నారనడంలో అతిశయోక్తిలేదు. పాఠశాల కాంపౌండ్ గోడను పగలగొట్టారని ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని మందలించినందుకు గొడ్డలి కామతో ప్రధానోపాధ్యాయునిపై దాడిచేసిన సంఘటన నంద్యాల జిల్లాలోని బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. దీనిపై జిల్లా కలెక్టరు రాజకుమారి ఆగ్రహం వ్యక్తం చేస్తు దాడిచేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేయాలని అదేశాలు జారీచేశారు. విద్యార్థిని మందలించిందని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై బదిలీ వేటు వేయడం, హెయిర్ స్టయిల్ మార్చిందని మరోక టీచర్‌ను సస్పెండ్ చేయడం, ఇద్దరు ఉపాధ్యాయులు 5 తరగతులను బోధించడం, స్వీపర్ పని, అటెండర్ పని ఉపాధ్యాయులతో చేయించడం తప్పుచేసిన విద్యార్థులను చిన్నగా మందలించే హక్కు కూడ లేకపోవడంతో మన విద్యావ్యవస్థ ఎటువైపు వెళ్తుందో అని అలోచించాల్సిన అవసరం ఉందని మేధావులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వెలుగోడు జలాశయానికి జనతాకిడి



**వెలుగోడు, జూలై 30, ప్రభాతవార్త:** వెలుగోడు జలాశయానికి కృష్ణా జలాలు భారీగా వచ్చిచేరడంతో జన తాకిడి సంతరించుకుంది. మంగళవారం బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి జలాశయానికి 12 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. జలాశం పూర్తిసామర్థ్యం 16.95 టిఎంసిలు కాగ ఇప్పటి వరకు 3.16 టిఎంసిల నీరు నిల్వ ఉంది. కాగ జలాశయం నుంచి నంద్యాల పట్టణానికి తాగునీటి అవసరాల నిమిత్తం 15 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా వెలుగోడు జలాశయం వద్ద మత్స్యకారులు చేపలుపడుతుండడంతో సందడి వాతావరణం నెలకొంది. వెలుగోడు సమీప గ్రామాల ప్రజలు విబిఆర్ జలాశయానికి కృష్ణాజలాలు వచ్చిచేరుతుండడంతో చూసేందుకు జనసందోహం నెలకొంది. మత్స్యకారులు, మరబోట్లు, పుట్టిల సహాయంతో విబిఆర్‌లో చేపలు పడుతుండడంతో సందడి వాతావరణం ఏర్పడింది.

## రాష్ట్రంలో అటవిక, ఆరాచక పాలన

-ఓటాన్ అకౌంట్ సమర్పించుకునేందుకే ఎత్తుగడ

-సూపర్ సిక్స్ కాదు డూఫర్ సిక్స్

-వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**నంద్యాల క్రైం, జూలై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, విధ్వంస పాలన చూస్తే మొత్తంగా ఒక అటవిక, ఆరాచక పాలన కనిపిసో ్తందని నంద్యాల జిల్లా ఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు ఆరోపించారు. మంగళవారం నంద్యాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలోని విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా మరో మూడు ఓటాన్ అకౌంట్‌కు వెళ్లింది. రాష్ట్రం మొత్తం బడ్జెట్ ఎంత, అందులో ఆదాయాలు ఎంత, ఖర్చులు ఎంత, రాష్ట్ర రుణాల మొత్తం ఎంత ఏపే శాఖలకు ఎంత, ఏ పథకాలకు ఎంత ఖర్చు వివరాలు చెప్పాల్సి ఉంటుందని ఎత్తుగడలకు పాల్పడుతున్నారని 7 నెలల పాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు వెళ్లడం బహుష ఎప్పుడు జరగలేదని ఆరోపించారు. చంద్రబాబువి రాష్ట్రంలో రాజకీయ పరిపాలన సాగిస్తున్నారని ఆయన పాలన అంతే. వెనుక నుంచి ముందుగా, తానోక కథను సిద్ధం చేస్తుంటారని ఆరోపించారు. 50 రోజుల్లో కూడ చంద్రబాబు చేసింది ఇది ఓటాన్ అకౌంట్స్ విషయంలో తనను తాను సమర్థించుకునేందుకు ఇది ఎత్తుగడ అని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే చెప్పిన మొదటి స్టోరి ఏమిటంటే రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిందని ఇప్పుడు ఏమిచేయలేని పరిస్థితి ఉందని క్రమం తప్పకుండా ఒక కథను చెప్పుకుంటూ వస్తున్నాడన్నారు. ఎన్నికల దగ్గర నుంచి చంద్రబాబు అతనిమీడియా ఈరాష్ట్రానికి ఉన ్న అప్పులు రూ.14 లక్షల కోట్లు అంటూ ఊదరగొట్టాయి. గుండెలు బాధేస్తున్నాయి. చంద్రబాబు సీటులోకి వచ్చి లెక్కలు చూసేసరికి ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా ఆ నంబరు కనిపించడం లేదు. చివరికి నంబరు కాస్త గవర్నర్ ప్రసంగానికి వచ్చేసరికి రూ.10 లక్షల కోట్లు అని తగ్గించారు. ఇలా గవర్నర్ చేత అపద్దాలు చెప్పించిన ఘనుడు అన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వ అధికారంలో మా కష్టాలు ఈ ప్రభుత్వానికి మేం ఏమి మిగిలించి దిగిపోలేదని చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన సరిగ్గా రెండురోజుల ముందు కేంద్రం నుంచి రాష్ట్రానికి డివిలేషన్ రూపంలో రావాల్సిన అక్షరాల రూ.5.655 కోట్లు వచ్చాయి. మొత్తం రూ.7.8 వేల కోట్లు అందుబాటులో వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయని వెసులుబాటు ఉన్నకూడ పూర్తిస్థాయి బడ్జెట్ చంద్రబాబు ప్రవేశపెట్టలేదు. కారణం వాగ్దానాలు తప్పించుకొని ప్రజలను మోసం చేయడానికి పన్నాగం ఇది అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే ఖచ్చితంగా సూపర్‌సిక్స్ ఎంత ఖర్చుచేస్తున్నారో చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తాను ఎన్నికల్లో మోసపూరితమై హామిలు అమలుచేయలేని పరిస్థితుల్లో ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారోనన్న భయం చంద్రబాబును వెంటాడుతుందన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వమా, లేక రౌడిరాజ్యమా లేక మాఫియా రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా ఇచ్చి అదుకున్నారని చంద్రబాబు ప్రభుత్వం ఖరీఫ్ మొదలైన ఇప్పటి వరకు రైతులకు ఇచ్చే సబ్సిడీలు, రైతు భరోసా అందలేదని లక్షలాది మంది రైతులు అందోళన చెందుతున్నారన్నారు. ఇసాక్ బాష మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి చంద్రబాబు పాలనలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ల్యాండ్ రీ సర్వే టైటిలింగ్ యాక్టు గురించి చంద్రబాబు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చుక్కల భూములు, ఇనాం భూములు, 20 ఏళ్ళ అసైడ్‌ల్యాండ్స్‌పై సర్వ హక్కులు వైసీపీ ప్రభుత్వం కల్పించిందని చంద్రబాబుకు దమ్ముంటే రద్దుచేయగలడా అని ప్రశ్నించారు. మద్యం షాపుల్లో లక్షలాది రూపాయల దోపిడిలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాలంటీర్ల కడుపు కొట్టారని ఆరోపించారు. తన ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర ప్రజలను అదోగతి పట్టించారని మరోసారి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడానికి అధికారంలోకివచ్చారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, డా.శశికళారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కష్టాలు చెప్పుకునేందుకు ఎన్ఎండి ఫరూక్ "మన ఊరు....మన బాధ్యత"కు తరలివస్తున్న ప్రజలు

-బాధితులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** సమస్యలు పరిష్కారం కాక వైసీపీ ఐదేళ్ళ పాలనలో కష్టాలు, కన్నీళ్ళతో వెల్లదీసిన బాధితులకు న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నిర్వహించిన "మన ఊరు...మన బాధ్యత" కార్యక్రమంలో భరోసా ఇస్తున్నారు. ప్రజల విన్నపాల పట్ల తక్షణమే స్పందిస్తున్న మంత్రి ఫరూక్ పలు సమస్యలను అప్పటి కప్పుడే పరిష్కరిస్తున్నారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఏవరు అధైర్యపడాల్సిన పనిలేదని ప్రతిఒక్కరికి అండగా ఉంటామంటూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. దీంతో తమ సమస్యలను కష్టాలను విన్నవించేందుక వందలాదిగా తరలివస్తున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో (రాజ్ టాకీస్)లో నేరుగా మంత్రి ఫరూక్‌ను కలిసి తమ కష్టాలను చెప్పుకుంటున్నారు. ప్రతి ఒక్కరిని నేరుగా కలిసిన మంత్రి వారి నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. అయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి అదేశాలు జారీచేశారు. అనంతరం మంత్రి ఫరూక్‌ను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించుకున్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులకు డిఈఓ హెచ్చరిక.....

-ముందస్తు అనుమతిలేనిదే కేజిబివి స్కూళ్ళలోకి వెళ్లకూడదు



**నంద్యాల విద్య, జూలై 30, ప్రభాతవార్త:** జిల్లాలో సమగ్ర శిక్షా అధ్వర్యంలో 46 కేజిబివి పాఠశాలలు పనిచేస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేకుండా కేజిబివి పాఠశాలల్లోకి ప్రవేశించరాదని జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థి సంఘాల నాయకులకు హెచ్చరించారు. మంగళవారం ఆయన పత్రికా ముఖంగా తెలియజేసిన సంఘటనలు ఇవి. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జిల్లా కలెక్టరు నుంచి కానీ, డిఈఓ నుంచి కానీ ముందుస్తు అనుమతి తీసుకున్న తరువాతే కేజిబివిల్లోకి ప్రవేశించాలని సూచించారు. ఈపాఠశాలల్లో 6 నుంచి 12 తరగతి వరకు చదివే బాలికలు హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యసిస్తుంటారు. వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని వారి సంరక్షణ దృష్ట్యా మహిళా సిబ్బందిని మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలల్లోకి ప్రవేశించకూడదని బేతంచెర్ల కేజిబివి పాఠశాల్లో విద్యార్థి సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేకుండా లోనికి వెళ్లడానికి ప్రిన్సిపాల్ అనుమతించకపోవడంతో ఆ పాఠశాలపై వారు అనేక ఆరోపణలు చేశారని ఈవన్ని అవాస్తవమని డిఈఓ పేర్కొన్నారు. దీనిపై విద్యార్థి సంఘాలు ఎలా స్పందిస్తాయో వేచిచూడాల్సిందే

## పాన్‌కార్డు పేరుతో భారీ స్కాం....

- చెక్‌చేసుకోండి లేకుంటే నష్టపోతారు



**నంద్యాల విద్య, జూలై 30, ప్రభాతవార్త:** దేశంలో ప్రతి పౌరులందరికి అత్యంత అవసరమైన శాశ్వత ఖాతా సంఖ్య దీనినే పాన్ కార్డు అంటారు. మన ఆర్థిక లావాదేవిలకు ఈ పాన్‌కార్డు ఎంతో ఉపయోగపడుతుంది. పాన్‌కార్డు ద్వారా కూడ సైబర్ నేరగాళ్లు భారీ స్కాంకు అలవాటు పడ్డారు. ఆదాయపన్ను శాఖ ఈపాన్‌కార్డును జారీచేస్తుంది. పన్ను చెల్లించే వారందరం దీనిమీదే లావాదేవిలు జరుపుతారు. దేశపౌరుడిగా అధార్‌కార్డు ఎలాంటి గుర్తింపు నిస్తుందో మన పాన్‌కార్డు ఆర్థికలావాదేవిలను తెలియజేస్తుంది. పాన్‌కార్డు ద్వారా ప్రతి ఒక్కరికి ప్రతే ్యకమైన సంఖ్యలను కేటాయిస్తారు. మన పాన్‌కార్డుతో కొందరు అనాధికార కార్యకలాపాలకు పాల్పడుతున్న సంఘటనలు సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. మన పాన్‌కార్డును వేరోకరు తమ కార్యకలాపాలకు అనాధికారికంగా ఉపయోగించడాన్నే పాన్‌కార్డు స్కాం అంటారు. అన్‌లైన్‌లో పాన్‌కార్డు స్కాంలు జరుగుతున్నాయి. నేర ప్రయోజనాలు దొంగతనాలు ఆర్థిక నేరాల కోసం ఈపాన్‌కార్డును దుర్వినయోగం చేస్తారు. పాన్‌కార్డు మోసాలకు గురికాకుండా ఉండటానికి ఆదాయపన్నుశాఖ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించింది. వెబ్‌సైట్‌లో వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయరాదు. క్రిడెట్ స్కోర్‌ను క్రమం తప ్పకుండా పర్యవేక్షించుకోవాలి. పాన్‌కార్డు దుర్వినియోగం జరిగితే మీ క్రిడెట్ స్కోర్ దాన్ని సూచిస్తుంది. నివారణ చర్యలు తీసుకొని పాన్‌కార్డు మోసం నుంచి రక్షించుకోవాలని ఆదాయపన్ను శాఖ తెలుపుతుంది.

## రైతులకు అండగా తెదేపా ప్రభుత్వం..

- ఎత్తిపోతల పథకాల సాగునీటి పంపింగ్‌ను ప్రారంభించిన రాఘవేంద్రరెడ్డి..



**కోసిగి, జూలై 30, ప్రభాతవార్త :** దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా ఉండడమే కాకుండా రైతుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మంత్రాలయంనియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి అన్నారు..మంగళవారం కోసిగి మండలంలోని తుంగభద్ర నది సమీపంలో నిర్మించిన గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు సంబందించిన సాగునీటి పంప్‌హౌస్‌లను ఆయన ప్రారంభించి సాగునీటిని పంపింగ్ చేసారు.. మంగళవారంకోసిగి మండల నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణలతో కలసి రాఘవేంద్రరెడ్డి గురురాఘవేంద్ర ప్రాజెక్టు పంప్ హౌస్‌లను, స్టేజ్-1, స్టేజ్-2లను పరిశీలించి మోటర్‌లను ప్రారంభించారు..అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి రైతు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు కోసిగి మండలంలోనిరైతుకు సాగుకోసం ప్రతి ఎకరానికి నీరు అందిస్తామన్న హామీ నెరవేర్చుతున్నామనా ్నరు.. తుంగభద్ర నది నీటితో పులికనుమ చెరువునునింపడం జరుగుతుందన్నారు..ఈ రిజర్వాయర్‌లో రెండు టిఎంసీలు నీరు నిలువ ఉంచుకోవడానికి వీలుంటదని తెలిపారు.. ముఖ్యంగాగత ప్రభుత్వం హయాంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టు కింద ఉండే చెరువులకు సంబంధించిన రిజర్వాయర్లకు సక్రమంగా సాగునీరు నింపేందుకు ముందుకు వచ్చేవారు కాదని, దీంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు..అంతేకాక ఈ పంప్‌కుతోడుదుద్ది పంప్‌హౌస్‌లలోని మోటర్లను కూడా ప్రారంభించి నియోజకవర్గంలోని అన్ని చెరువులను తుంగభద్ర నదినీటితో నింపుతామన్నారు..అంతేకాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ఇంటింటికి మంచినీటి కొళాయిని అందించేందుకు కృషి చేస్తామన్నారు..ఇందుకోసం జలవనరులశాఖ అధికారులతో చర ్చలు జరుపుతున్నామని, త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలోజ్ఞానేష్, వక్రాణి వెంకటేశ్వర్లు, అరివిలి వీరేష్, బసలదొడ్డి ఈరన్న, మాలపల్లి లక్ష్మయ్య, రాజేంద్రనాయుడు, గోపాల్‌రెడ్డి, బిజెపి రాముడు, తాయన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి



**బనగానపల్లె, జూలై 30, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు, బనగానపల్లె, కోవెలకుంట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ మేరకు మార్కెట్ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారా, ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా అని ఆయన పరిశీలించారు. అవకతవకలకు పాల్పడినట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి హుండీ ఆదాయం రూ.13.09లక్షలు



**బేతంచెర్ల, జూలై 30, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సమేత క్షేత్రానికి 33 రోజుల్లో రూ.13,9,176ల ఆదాయం హుండీల ద్వారా చేకూరినట్లు ఈవో మరియు ఉపకమిషనర్ రామాంజనేయులు మంగళవారం తెలిపారు. దేవాలయంలోని స్వామి అమ్మవార్ల హుండీలల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగింది. ఇందులో స్వామివారి హుండీల ద్వారా రూ.10,83,942లు నగదు, 10.210గ్రాముల బంగారం, 510.426గ్రాముల వెండి వచ్చింది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ ద్వారా రూ.2,15,400ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం రూ.13,9,176ల నగదు, 10.210గ్రాముల బంగారం, 510.426గ్రాముల వెండి లభించినట్లు ఆయన తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

**కర్నూలు మున్సిపల్, జూలై 30, ప్రభాతవార్త:** వచ్చేనెల 1న ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక కౌన్సిల్ హాలులో జరిగే స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం నగర పాలక కార్యదర్శి నాగరాజు, మేనేజరు చిన్నరాముడు, ఆర్ఓ జునైద్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతాయని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో పాల్గొని అధికారులు నియమితులయ్యారని అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు ఇప్పటికే కోరామన్నారు. ఓటు వేసే కార్పొరేటర్లకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో క్లర్క్ జిఎం శ్రీకాంత్, రామకృష్ణలు పాల్గొన్నారు.